# ఆత్మసౌందర్యం

— లాడేపల్లి భాగ్యలక్ష్మీ మాధవ్

సృష్టికి మూలకర్త అయిన బ్రహ్మదేమునికి ఓ చిత్రమైన కోర్కె కలిగింది. అన్ని జీవరాసులకీ "సృష్టికర్త" అయిన తాను, ఇంతవరకూ చేసిన సృష్టికి అతీతంగా, ఏడేదు పద్నాలుగు లోకాలలో లేని అపురూప సౌందర్యరాశిని సృష్టించాలని.

"అనుకోవటమే తడవుగా... వెంటనే అతి దీక్షగా ఓ అందాలరాశి రూపుని అపురూపంగా మలచసాగాడు.

'ఆ అందాలరాశిని సృష్టించటంలో దీక్షగా మునిగిన బ్రహ్మదేవునికి ఇతర సృష్టిమీద ధ్యాస మళ్ళటం లేదు. అందరూ బ్రహ్మదేవుని దీక్షకి భయంతో గడగడలాడిపోయారు. ఆయన అలా ఉండిపోతే సృష్టి ఆగిపోయే ప్రమాదముంది. ఆయన దీక్షనుండీ తెలివిగా దృష్టి మళ్ళించగల శక్తి ఒక్క నారదునికి మాత్రమే వుంది.

★ ★ ★

"నాన్నగారూ......"

"..............."

"నాన్నగారూ..." బెదురుతూనే గట్టిగా పిలిచాడు నారదుడు.

"తాము సృష్టించిన అపురూప లావణ్యరాశికి తుదిమెరుగులు దిద్దుతున్న బ్రహ్మకి లీలగా వినిపించింది నారదుని పిలుపు."

"ఊ..." అన్నాడు యదాలాపంగా.

"ఎలా చెప్పాలో అర్థం కాలేదు నారదునికి."

"ఒక్కక్షణం ఆలోచించి... నాన్నగారూ! ఎవరీ లావణ్యరాశి? ఏమీ ఎరగనట్లు అడిగాడు నారదుడు."

"రంభా... ఊర్వశీ, మేనకా మొదలగాగల దేవకాంతలు సైతం సిగ్గుపడేలా ఒక సౌందర్యాన్ని సృష్టించాలని అనుకున్నాడు. అందుకే అతిశ్రద్ధగా అపురూపంగా మలచాను ఈ రూపుని. ఎలా ఉంది నారదా" అన్ని కోణాలలోంచీ ఆమె అందచందాలను మరోసారి పరిశీలించి తృప్తిగా తలపంకించాడు బ్రహ్మదేముడు.

"పచ్చి వెలక్కాయ గొంతుకడ్డు పడ్డట్టయింది నారదునికి."

"తమాయించుకుని సమాధానం చెప్పాడు."

"అబ్బ! నాన్నగారూ... ఇంతటి సౌందర్యరాశి పధ్నాలుగు లోకాలలోనూ లేదు మీ సృష్టి అపూర్వం! అనంతం! అద్భుతం......!"

"అస్ఖలిత బ్రహ్మచారి...... నిరంతరం నారాయణ నామం తప్ప అన్యమెరుగని నారదుని సైతం క్షణకాలం మోహావేశాలలో నింపింది ఆ ప్రతిమ."

"తండ్రీ, కొడుకు సంభాషణ చాటుగా వింటున్న సరస్వతికి ఒళ్ళు మండిపోయింది."

"అమ్మో! ఈ మగవాళ్ళను నమ్మకూడదు! ఆడదంటే ఆమడదూరం పరుగెత్తే నారదుడు కూడా ప్రాణం లేని ఓ సౌందర్య ప్రతిమని చూడగానే అలా మోహంలో పడిపోయినట్లున్నాడే. ఆ ప్రతిమకి ప్రాణం పోసి... సజీవంగా కళ్ళముందు తిరుగుతుంటే అమ్మో! ఇంకేమయినా ఉందా! స్త్రీ సహజమైన ఈర్ష్యతో... సరస్వతీదేవి కూడా ఒకింత చలించింది."

"ఆమెకి చాలా భయం వేసింది."

"బ్రహ్మదేముని పరవశత్వం చూస్తూంటే ... ..."

"నారదా! నారదా... గట్టిగా పిలిచింది మాత. అపుడే అక్కడికి వచ్చినదానిలా."

ఉలిక్కిపడ్డాడు నారదుడు. తల్లి స్వరంలోని తడబాటుని చూచి.

"వచ్చావా! రాణీ! చూడు! ఎంత బాగుందో? ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇంకెలా వుంటుందో! భార్య ముఖం చూడకుండానే మాట్లాడసాగాడు బ్రహ్మ."

"సరస్వతికేం పాలుపోవటం లేదు. తనను తాను నిగ్రహించుకునేందుకు విశ్వప్రయత్నం చేసి సఫలీకృతు రాలైంది."

"అవును నాథా! చాలా అందంగా ఉంది. ఏ మాత్రం గొంతులో తన బాధ తెలియకుండా సమాధాన మిచ్చింది సరస్వతి."

"తల్లి బాధని అర్థం చేసుకున్నాడు నారదుడు."

"తన ప్రవర్తనతో మాతృమూర్తి మనసు క్షణకాలం బాధపెట్టినందుకు ఒకింత సిగ్గుపడ్డాడు."

ఎలాగైనా తల్లిబాధ తీర్చాలని నిర్ణయించుకున్నాడు.

★ ★ ★

సౌందర్యానికి ప్రతీక అయిన ఆ విగ్రహానికి ప్రాణంపోశాడు నారదుడు చూస్తుండగానే బ్రహ్మదేముడు.

"నాన్నగారూ! నారుదుడేదో చెప్పబోయాడు ..."

"తల్లి గర్భస్థావ పిండరూపంలో ఉండే ప్రతి జీవికీ ప్రాణప్రతిష్ఠ చేయటం సృష్టికర్తకి మామూలే. కానీ, బాల్యదశని దాటి యవ్వన ప్రారంభ దశలోని సౌందర్యాన్ని ఆ ప్రతిమలో తీర్చిదిద్ది, అపురూప యువ్వన సౌందర్యరాశిలో ప్రాణం పోయటం బ్రహ్మదేవుని తొలి వింత చర్య. దాని పర్యసానం ఏమిటో......"

"జీవం పోసుకుని తనముందు తిరుగుతున్న ఆ వయ్యారి అందాల సోయగాన్ని చూచి పరవశించి పోయాడు విధాత. ఆయనకేమి కనుపించటం లేదు. ఎక్కడ చూచినా ఆమె రూపే... అసలీ సృష్టికి తానే మురిసిపోతూ విచిత్రమైన మైకంలో పడి పోయాడు క్షణకాలం తనెవరో కూడా మరచి."

"వయ్యారంగా నడచి ముందుకొచ్చి సరస్వతి దేవికి పాదాభివందనం చేసింది ఆ సుందరి."

"ఒక్కసారి ఆ సుందరి మోముచూచిన సరస్వతీదేవి కూడా క్షణకాలం మైమరచిపోయింది తన భర్తలోని సౌందర్య పిపాసకు."

"అమ్మా!" అన్న పిలుపు అతి మధురంగా ఆ వయ్యారి నోట్లోంచి బయటకు వచ్చింది ఆర్తిగా.

"సరస్వతీదేవి మాతృ హృదయం ఉప్పొంగి పోయింది."

★ ★ ★

"నాథా......"

"ఏమండీ......"

"మౌనంగా ఏదో ఆలోచిస్తున్న బ్రహ్మదేముడు ఉలిక్కిపడ్డాడు భార్య పిలుపు విని."

ఏమిటన్నట్లుగా భార్యముఖంలోకి చూశాడు.

"ఏమీకాదు... ఆ బాలికను ఏన్నాళ్ళు మనమిలా ఉంచుకుంటాం? చక్కని వరుడిని చూచి ఆమెకి వివాహం చేద్దాం!"

"ఏమిటే? కోపంతో మండిపడ్డాడు బ్రహ్మ దేముడు."

"గడగడలాడింది చదువులతల్లి."

"ఇంత అపురూపంగా సృష్టించిన ఆమెకి పెళ్ళిచేసి పరాయింటికి పంపటమా? అసంభవం!"

"అదేమిటి నాథా! ఆడపిల్ల అత్తవారింటికెళ్ళ టం అసంభవమా!"

పెళ్ళిచేసి అత్తవారింటికి పంపటం సర్వ సామాన్యం......

"అయినాసరే నేనామెకి పెళ్ళి చేయను"

"మరి... ఆశ్చర్యంగా అడిగింది చదువుల రాణి"

"మనదగ్గరే ఉంటుంది... స్థిరంగా అన్నాడు బ్రహ్మ."

అంటే... ఆమె యవ్వనం అడవినికాచిన వెన్నెలేనా?

"క్షణం ఆలోచించాడు బ్రహ్మ"

"ఎందుకవుతుంది... ఆమెను నేనే పెళ్ళిచేసు కుంటాను. అపుడు ఆమె ఎక్కడకూ పోనక్కర లేదు... సదా నా కళ్ళముందే ఉంటుంది. తానేం మాట్లాడతున్నాడో కూడా తెలియని మోహంతో అనాలోచితంగా అన్నాడు బ్రహ్మ."

"శివ... శివా... రెండు చేవులూ గట్టిగా మూసుకుంది సరస్వతి. ఆమె ముఖం తెల్లగా పాలిపోయింది."

"బ్రహ్మ, సరస్వతులకు నమస్కరించాలని వచ్చిన... ఆ సుందరి బ్రహ్మదేవుని మాటలు వినగానే తెల్లబోయింది."

ఒక్కసారి బ్రహ్మదేముని పాదాలమీద పడిపో యింది తండ్రి అంటూ.

"ఆ పిలుపు విన్న బ్రహ్మదేముని కంటికి కప్పుకున్న పొరలు తొలగిపోయాయి. తాను చేసిన తప్పేమిటో తొలిసారిగా ఆయనకర్థం అయిపో యింది.

"తనలోని మోహం తొలగిపోగా... ఆప్యా యంగా ఆమెని లేవనెత్తి ఆశీర్వదించాడు."

"సరస్వతిదేవి తేలికగా నిట్టూర్చింది.'

★ ★ ★

"తామే తల్లిదండ్రులుగా ఆ సుందరికి "అహల్య" అనే నామకరణం చేశారు బ్రహ్మ సరస్వతులు.

"అహల్య అందచందాల గురించి అన్నిలోకాలు మారుమ్రోగిపోయాయి."

ఎందరో దేవతలు ఆమెని వివాహమాడాలని ఉవ్విళ్ళూరారు. ఆఖరుకి దేవేంద్రుడు కూడా ఆమె అందానికి పరవసించిపోయాడు.

కానీ............

"బ్రహ్మదేవునికి ఒక్కరూ నచ్చలేదు. నార




దుడూ, సరస్వతి ఎంతగా చెప్పినా... తనకు సంతృప్తిగా వుంటేగానీ ఒప్పుకునేదిలేదని ఖచ్చి తంగా చెప్పేశాడు."

"ఎన్నిలోకాలు తిరిగినా... నిజానిక అహల్యకు తగిన వరుడు దొరకడం దుర్లభం అని బ్రహ్మదేము నికి కూడా తెలుసు. ఇలా అయితే అహల్యకు పెండ్లి కూడా కాదని."

"నారదుడు విసిగిపోయాడు. ఎలాగైనా తండ్రి మూఢత్వం పోగొట్టాలని నిర్ణయించుకున్నాడు."

"తండ్రీ! నేనొక ఉపాయం చెబుతాను."

"చెప్పు! నారదా......"

"మన అహల్యకు మనం వరుడిని తేవటం అసంభవమని తేలిపోయింది. అందుకే ఏదైనా ఒక పరీక్ష పెట్టి స్వయంవరం ఏర్పాటుచేద్దాం."

"సరే" సాలోచనగా అన్నాడు బ్రహ్మ.

"ఎవరైతే సర్వలోకాలు చుట్టి... ముందుగా వస్తారో వారిని అహల్య వరిస్తుంది. అపుడిక అందంతో పనిలేదు. సామర్థ్యంతో తప్ప."

"దేవతలందరూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు."

"దేవేంద్రుడు కనురెప్ప మూసి తెరిచేలోపు మాయమయిపోయాడు."

"ఎవరి ప్రయత్నం వారు చేయసాగారు."

"నారదుడు ఓ నిర్ణయానికి వచ్చాశాడు."

నారాయణ నామం జపిస్తూ భూలోక వాసు డయ్యాడు.

★ ★ ★

క్రూర మృగాలు నడయాడే అడవిలో చెదలు తనచుట్టూ పుట్టలు కట్టగా చెదరని నిశ్చింతతో పుట్టల్లో పుట్టగా తపస్సు చేసుకుంటున్న "గౌతమ మహర్షి దగ్గర కొచ్చాడు నారదుడు, నారాయణ మంత్రం జపిస్తూ ఏదో ధృఢ నిశ్చయంతో అతని ముఖం గంభీరంగా అయిపోయింది.

నారాయణ మంత్రం చెవిని సోకగానే ధ్యాన ముద్రలో మహర్షి కళ్ళుతెరిచాడు.

"భయంకరమైన ప్రకృతి భీభత్సాలకు చెక్కు చెదరని ఆ గౌతముని తపస్సు "నారాయణ మంత్రం" చెవిసోకగానే చెదరిపోయింది.

"ఎంతటి మహిమ ఆ నారాయణ నామానికి!"

కళ్ళు తెరిచిన ఆయనకి మందహాసంతో నారదుడు కనుపించాడు.

తపస్సు చేసుకునే తనతో బ్రహ్మపుత్రునికేం పనో అర్థం కాలేదు. ప్రశ్నార్ధకంగా చూశాడు.

"మహర్షీ! మీరు పెళ్ళి చేసుకుంటారా! ప్రశ్నించాడు నారదుడు.

"నారదుని వింత ప్రశ్న మహర్షికి నవ్వు తెప్పించింది.

"సందర్భం కాని ఆ ప్రశ్న అర్ధం కాకపోయినా"

"నారదా! నీకేమయినా పిచ్చిపట్టిందా... ఈ వయసులో... ఎక్కడో అడవిలో ముక్కు మూసు కుని తపస్సు చేసుకునే నన్ను ఎవరు పెళ్ళిచేసు కుంటారు? ప్రశ్నించాడు వృద్ధముని.

అదంతా మీకెందుకు? మీరు చేసుకుంటారా? లేదా?

"కాంత... తానై వలచి వస్తానంటే వద్దనే మూఢుడుంటాడా? అదీకాక వేళకి పూజాసామగ్రి అమర్చి, నా ఆలనా... పాలనా... చూచే ఇల్లాలు లేకే ఇలా అడవిలో తపస్సు చేసుకుంటున్నాను... గృహస్థాశ్రమంలో ఆ ధ్యానం ఇంకా నిష్టగా చేయవచ్చు......"

"సరే... నేను చెప్పినట్లు చేయండి. లేవండి... ఆ పుట్టలోంచి..."

సరే! కొంచెం చేయి ఆసరాగా ఇయ్యి. కూర్చుని... కూర్చుని... కాళ్ళు బండ బారి పోయాయి. ఆయాసపడుతూ అన్నాడు గౌత ముడు.

నారదుడు తనలో తానే నవ్వుకున్నాడు.

ఈ మానవులెంత దుర్బలుడు! కాంతా... కనకాలకు ఎంత దాసులు తనను చేసుకోవటానికి ఎవరు ముందుకొస్తారు? అన్నాడు గానీ, తనకీ వయసులో పెళ్ళి ఏమిటి? అని అనకపోగా నవయవ్వను డనే భావన అపుడే తొంగిచూస్తుందా నడకలో.

"నెమ్మదిగా ఆయనను బయటకు తెచ్చి... ఒంటికున్న మట్టి దులిపి, జడలు కట్టిన జుట్టు సరిచేసి ఒక చెట్టుక్రింద కూర్చోపెట్టి బ్రహ్మదేవుని నిర్ణయం వినిపించాడు."

"అమ్మో! పందుముసలివాడను! నేను అన్ని లోకాలు తిరిగి ముందురాగలనా... అపుడు తెలిసింది ఆయనకి తిరిగి తన వయసు."

అదంతా నేను చూసుకుంటాను. నేను చెప్పినట్లు చేయండి... చాలు! సరే అన్నట్లుగా తలూపాడు గౌతముడు.

★ ★ ★

"అందాల అహల్యను వరించే ఆ అందాల వరుడెవ్వరో! అని ఆలోచిస్తున్న ఆ దంపతుల దగ్గర గౌతముడితో సహా వచ్చాడు నారదుడు.

పండి వడుగైన ఆ వృద్దుడెందుకొచ్చాడో... అక్కడున్న వారికెవరికీ అర్థం కాలేదు. ప్రశ్నార్ధ కంగా నారదుని చూశాడు చతుర్ముఖుడు.

మన అహల్య వరించబోయే వరుడు నాన్న గారూ...

"నారదా... గట్టిగా అరచి కళ్ళు మూసుకుంది సరస్వతి..."

"అవునమ్మా!"

"నీకేమయినా పిచ్చిపట్టిందా!"

లేదమ్మా! నాన్నగారి పరీక్షలో ఈ మహర్షి నెగ్గారు...

అందరూ తెల్లముఖం వేశారు...

"అదెట్లా! కోపంగా అరిచాడు విధాత."

"మీకు తెలియనిదీ, నేను చెప్పేది ఏముంది తండ్రీ! సమస్త దేవతలకూ కొలువైన దేవి?"

"గోమాత!"

"అట్టి నిండు గర్భవతైన గోమాత తన శిశువును ప్రసవిస్తున్న సమయంలో ఎవరైతే ఆ గోవు చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ చేస్తారో... వారు సమస్తలోకాలు చుట్టివచ్చినట్లే గదా... ఆ పనే... ఈ గౌతమ మహర్షి చేశారు... మీరు మాట తప్పకుండా మన అహల్యనిచ్చి వివాహం చేయండి. తద్వారా అహల్య పవిత్రురాలవుతుంది... శాంతంగా చెప్పాడు నారదుడు."

"అపుడు తెలిసింది బ్రహ్మకి తనెంత పిచ్చిపని చేశాడో అనాలోచిత చర్యకి ఫలితమెలా ఉందో... ఆయన అలా మౌనంగా చూస్తుండగానే అహల్య తనచేతిలోని పూలమాలతో గౌతముని కంఠాన్ని అలంకరించింది.

"ఆత్మ సౌందర్యం ముందు బాహ్యసౌందర్యం ఎందుకూ పనికిరాదనే నీతిని చెప్పకనే చెప్పిన నారదుని నిర్ణయానికి అందరూ హర్షించారు."

అందరికంటే తానే ఎల్లప్పుడూ అధికంగా ఉండాలనుకునే ఇంద్రునికి కూడా పాఠం చెప్పి నట్లయింది. అన్నిలోకాలూ క్షణాలమీద చుట్టివచ్చి కూడా అపరాజితుడైనందుకు అతని కళ్ళు ఈర్ష్యతో భగ్గుమన్నాయి. ప్రతీకారవాంఛ ఆ కళ్ళలో పాములా కదలాడింది.

"అందుకే... ఏమీ తెలియనట్టు కాటు వేయటానికి పొంచి ఉన్న పాములా ఉండిపో యాడు."

బ్రహ్మ గతాన్ని తలచుకుని సిగ్గుపడ్డాడు."

అందుకే............

"బ్రహ్మకైనా పుట్టు రిమ్మతెగులు" అనే నానుడి నాటినుంచే అందరినోటా పలుకబడింది. ●

---

## సారీ

హీరో: సారీ తారగారు పెళ్ళయిన మీతో శోభనం సీన్లో నటించాలంటే సిగ్గుగా వుందండి.

హీరోయిన్: సారీ రావు... నిన్న రాత్రేగా... పడుకొంటాం అంటే.. కార్యం వుండదు కదా మరి సిగ్గెందుకు?

రా: వేసారపు మాధవయ్య



## పట్టువదలని రంజిత్

భారీస్థాయిలో నటుడు రంజిత్ తన స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'కార్నామా' ఘోరం గా ఫ్లాప్ అయినప్పటికీ రంజిత్ వెంటనే 'ఖుదా తమాషా' అనే మరో భారీ చిత్రాన్ని చేస్తున్నట్లు ప్రకటించాడు. పోయిన చిత్రంలో వినోద్‌ఖన్నా హీరో అయితే ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి హీరో.